
అడల్ట్స్ ఓన్లీ కథ

# దొంగకి తేలు కుడితే...

పెన్మెత్స శ్రీకాంత్ రాజు

రూపేష్- మాణిక్యాలరావుగారికి నలుగురాడపిల్లల మధ్య ఒక్కగానొక్క మగనలుసు. అవటానికి సన్నకారు రైతే అయినా ఖచ్చితమైన మాట తీరు, నికార్సయిన వ్యవహారశైలి ఆయనను ఊరి పెద్దమనుషులలో ఒకడిని చేసాయి. ఆ ఊళ్ళో ఎలాంటి తగాదా అయినా చిటికెలో పరిష్కరించేస్తాడాయన. ఇంతవరకు ఆయన చెప్పిన తీర్పుని, చేసిన సర్దుబాటుని వేలెత్తి చూపిన వాళ్లు లేరు.

రూపేష్ పట్నంలో ఇంజనీరింగు చదువుతున్నాడు. హాస్టల్‌లో ఉంటే మెస్ భోజనం పడటం లేదని, రూం అద్దెకు తీసుకుని స్వయంపాకం చేసుకుంటున్నాడు. రకరకాల పచ్చళ్లు, పొడులు, నెయ్యి, అప్పడాలు వంటివి అతని తల్లి తయారుచేసి పంపుతోంది. ప్రతి నాలుగైదు రోజులకోసారి మాణిక్యాలరావు వచ్చి కొడుకు బాగోగులు విచారించి వెళుతున్నాడు.



క్రిందన పెద్ద పోర్షనులో ఇంటిగలవాళ్లు ఉంటున్నారు. డాబామీద ఉన్న ఒక్క గదిని రూపేష్‌కి అద్దెకు ఇచ్చారు. ఇంటిగలవాళ్లు చాలా మర్యాదస్తులు! వారికి ఇద్దరాడపిల్లలు. పెద్దమ్మాయి మాలిక. డిగ్రీ చదువుతోంది. చిన్నమ్మాయి పల్లవి టెన్త్ క్లాసు చదువుతోంది. ఇద్దరు ఎదిగిన ఆడపిల్లలున్న ఆ ఇంటి యజమాని ఓ బ్యాచిలర్‌కి రూం అద్దెకు ఇవ్వటానికి అస్సలు ఒప్పుకోలేదు. కానీ మాణిక్యాలరావుగారి గురించి తెలిసినవాళ్ల ద్వారా వినటం వలన రూపేష్ నెమ్మదస్తుడిలా కనిపించే సరికి కాదనలేకపోయాడు.

రాత్రి తొమ్మిది దాటేక బయట తిరగకూడదు, ఫ్రెండ్స్‌ను ఎక్కువ మందిని ఇంటికి తీసుకురాకూడదు లాంటి కామన్ కండిషన్స్‌తో రూపేష్‌కు రూం అద్దెకు ఇచ్చాడు!

మాలికను మొదటిసారి చూసినపుడే రూపేష్ గుండె లయతప్పింది. రాయంచలాంటి నడక, అడుగు తీసి అడుగేస్తుంటే వయ్యారంగా కదిలే వాల్జడ! సన్నజాజి మొగ్గలాంటి తీరైన పర్సనాలిటీ... హుందాగా ఉన్న ఆమె ప్రవర్తన అతన్ని అమితంగా ఆకర్షించాయి.

చిరునవ్వుతో ప్రారంభమైన పలకరింపు ''హలో'', ''హాయ్'' అనుకునే వరకూ వచ్చింది.

ఓరోజు.. ఉన్నట్టుండి రూపేష్ ప్రపోజ్ చేసాడు.. ''మనిద్దరం పెళ్లి చేసుకుంటే బావుంటుంది. ఇప్పుడు కాదు, నా చదువు పూర్తయ్యాక...'' అని.

మాలిక ఆలోచనలో పడింది. 'అతను లవ్ చేస్తున్నాను అనడం లేదు! పెళ్లి చేసుకుందామంటున్నాడు. అదీ తన చదువు పూర్తయ్యి, జీవితంలో సెటిల్ అయ్యాక...'

ఎందుకో రూపేష్‌ని నమ్మాలనిపించింది మాలికకి.

ఆమె మౌనం అంగీకారమేనని తెలుసు అతనికి.

ఇంకొంచెం ఎక్కువ సమయం మాట్లాడుకోసాగేరు. ఇంట్లోనే కాకుండా పార్కుల్లోనూ... సిన్మాహాళ్లలోనూ కలుసుకుని మాట్లాడుకోసాగేరు.

''మనిద్దరి అభిరుచులు, భావాలు ఇలా కలిసిపోతున్నాయేంటి?..'' అని ఆశ్చర్యపోసాగారు.

ఇద్దరూ మంచి యవ్వనంలో ఉన్నారు. మాటలు కరచాలనాల వరకు... ఆ తర్వాత ముద్దుల వరకు... ఆ తర్వాత ఓ వర్షం కురవని రాత్రి.. ఏకాంతానికి అవకాశం దొరికిన రాత్రి.. ఇద్దరూ ఒకటయిపోయారు!

''ఆ ఏముంది.. పెళ్లి తర్వాత జరగాల్సింది ముందు జరిగింది'' అని తేలిగ్గా అనుకున్నారిద్దరూ..

అడపాదడపా వాళ్ళ కలయిక కొనసాగుతూనే ఉంది.

ఈమధ్య బంధువుల ఇంట్లో జరిగిన పెళ్లికి అటెండ్ అయ్యాడు రూపేష్. అక్కడ తన మావయ్య కూతురు కార్తీకని చూసాడు. చిన్నప్పట్నుంచి అందరూ కార్తీకని రూపేష్ పెళ్లాం అని ఆటపట్టించేవారు.

కార్తీక కుందనపు బొమ్మలా

ఉంటుంది.

మాలికతో కార్తీకని కంపేర్‌చేసి చూసేడు రూపేష్. మాలిక కంటే కార్తీక చాలా అందగత్తె! అతని మావయ్య ఈ మధ్య చాలా సంపాదించాడు. ఆయన సంపాదనలో కొంత వజ్రాల నగల రూపంలో ఆయన ఏకైక కుమార్తె కార్తీక శరీరం మీద ధగధగా మెరుస్తోంది!

ఉండటానికో ఇల్లు తప్ప పెద్దగా ఆస్తులు లేని మాలికని చేసుకోవడం కంటే ఆస్తీ, అంతస్తూ, మంచి హోదా కలిగిన మేనమామ కూతుర్ని చేసుకుంటే మంచిదన్న నిర్ణయానికి వచ్చాడు రూపేష్.

''ఏరా... కార్తీక ఎలా ఉంది. మీ మామయ్య నీ చదువు పూర్తి కాగానే పెళ్లి చేసేద్దాం అంటున్నాడు. ఇప్పుడు తన కున్న ఆస్తికి మనం తూగలేమనుకుకో. మేనల్లుడివని, చిన్నప్పట్నుంచి అనుకున్న సంబంధమని నీకే ఇచ్చి చెయ్యటానికి సిద్ధ పడుతున్నాడు'' రూపేష్‌తో అన్నాడు మాణిక్యాలరావు.

''మీ ఇష్టమే నా ఇష్టం నాన్న'' అన్నాడు రూపేష్, తండ్రిచాటు బిడ్డలా ఫోజిస్తూ.

ఎప్పుడైతే కార్తీకని చూసాడో అప్పుడే మాలికని మనసులోంచి చెరిపెయ్యడం మొదలుపెట్టేడు రూపేష్. ఎప్పుడైనా సమయం కుదిరినప్పుడు మాలిక అందించే శారీరక సౌఖ్యంకోసం మాత్రమే అతని మనసు వెంపర్లాడు తోంది.

త్వరలో రూం ఖాళీ చేసెయ్యాలని మెల్లగా మాలికతో సంబంధాన్ని కొంచెం కొంచెంగా తగ్గించేసుకోవాలని నిర్ణయించుకున్నాడు రూపేష్.

★ ★ ★

రూపేష్‌కి రాకేష్ చాలా క్లోజ్ ఫ్రెండ్. అతను బెంగుళూరులో ఇంజనీరింగ్ చదువుతున్నాడు. సెలవులకి ఆంధ్రా వచ్చిన రాకేష్ రూపేష్‌ని కలిసాడు.

చాలాకాలం తర్వాత కలవడంతో ఇద్దరూ మనసు విప్పి మాట్లాడుకోసాగారు. మాటల మధ్యలో మాలికతో తన ఎఫైర్ సంగతి రాకేష్‌తో చెప్పేడు రూపేష్.

''అయితే నువ్వా అమ్మాయిని పెళ్ళి చేసుకుంటావన్నమాట?'' అన్నాడు రాకేష్.

''చేసుకుంటానని ఆ అమ్మాయితో చెప్పేను. కానీ జస్ట్ తనతో టైమ్ పాస్ చేస్తున్నాను. మా మావయ్య కూతురు కార్తీకతో నా పెళ్ళి ఎప్పుడో నిశ్చయం అయిపోయింది'' కన్నుకొట్టి నవ్వేడు రూపేష్.

''నువ్వెలాగూ ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోవు కదా! జస్ట్ ఫర్ ఫన్.. నా కోసం తనని ఒక్కసారి ఒప్పించరా?'' బతిమలాడేడు రాకేష్.

''ఏమిటి? ఆ మాట నేనంటే నిన్నూ, నన్నూ కూడా నరికి పారేస్తుంది. ఎలాగో నాకు పడింది కాని అసలా అమ్మాయి అలాంటిది కాదు''

''ఏవో ఓ మార్గం చూడు. ఆడగాలి కోసం అల్లాడిపోతున్నాను'' అన్నాడు రాకేష్.

సాలోచనగా తలపింకించాడు రూపేష్. అతని మదిలో ఓ పథకం రూపుదిద్దుకుంది.

రెండ్రోజుల తర్వాత..

ఆ రోజు సాయంత్రం ఇంటి యజమాని, అతని భార్యా చిన్న కూతురూ ఏదో మ్యారేజి పార్టీకి వెళ్లారు. మాలిక తలనెప్పిగా ఉందని వంకపెట్టి ఇంట్లోనే ఉండిపోయింది.

సంధ్య చీకట్లలుముకోగానే రూపేష్ రూంకొచ్చింది.

''ఎన్నాళ్లయింది మాలికా.. నీతో మనసారా మాట్లాడి'' ప్రేమ ఒలకబోసాడు రూపేష్.

''నిజమే.. కానీ మా ఇంట్లో అనుమానం రాకుండా ఉండాలంటే అన్ని వేళలా జాగ్రత్తగా ఉండాలి. పెళ్ళయ్యేవరకు మనకీ బాధ తప్పదు'' అతని చేతిని చెంపకు ఆన్చుకుని అంది మాలిక.

''ఈరోజు నువ్వొస్తానన్నావని మిల్క్ షేక్ చేసాను'' ఆమెకు గ్లాసు అందించాడు.

''మరి నీకు...''

''నేను అరగంట క్రితమే తాగేసి ఇది నీ కోసం ఉంచాను''

మాలిక తాగటం పూర్తి చేసింది.

ఇద్దరూ మంచం మీద కూర్చున్నారు.

''ఏంటో మత్తుగా ఉంది'' మాలిక రూపేష్ భుజంపై తలవాల్చింది.

''నిద్రొస్తే పడుకో...'' ఆమెని మంచం మీద పడుకోబెట్టాడు. లైటార్పి బయటకొచ్చి రూం తలుపు దగ్గరకేసి సెల్‌లోంచి రాకేష్‌కి డయల్ చేసి ''అంతా రెడీ'' అని చెప్పాడు.

పది నిమిషాల్లో రాకేష్ వచ్చాడక్కడికి. అతని ముఖం మెరుస్తోంది. ''థాంక్స్‌రా'' అన్నాడు.

''ఏనుగులు వచ్చి తొక్కినా లేవదనుకో. అయినా లైట్ వేయకు. నిశ్శబ్దంగా నీ పని ముగించుకుని త్వరగా రా'' సూచనలిచ్చాడు రూపేష్.

అరగంట తర్వాత...

నుదుట పట్టిన చమటను కర్చీ

## జాగ్రత్తపడుతున్న ఫర్జానా

**'భాగ్యలక్ష్మి బంపర్ డ్రా' తర్వాత ఇటీవల 'సీమ శాస్త్రి'లో నటించిన ఫర్జానా మరో రెండు తెలుగు చిత్రాల్లో హీరోయిన్‌గా నటిస్తోంది. బాగానే వుంది కానీ, సౌతిండియన్ ఫుడ్ ఎక్కువగా తింటుండడం వల్ల తను వెయిట్ పెరుగుతూ లావు అవుతున్నట్టు గమనించానని సిన్సియర్‌గా చెబుతోంది. అందుకనే కాస్త ముందుగానే జాగ్రత్తపడడం మొదలెట్టింది. ఎంతయినా రుచికరంగా వుండే దక్షిణాది వంటకాలు తినకుండా వుండలేను, అలాగని బరువు పెరిగి పర్సనాలిటీ మారితే కెరీర్‌కి నష్టం- అందుకనే స్లిమ్ పర్సనాలిటీ కోసం కృషి చేస్తోం దిట ఫర్జానా.**



ఫేతో తుడుచుకుంటూ రూం బయటకొచ్చాడు రాకేష్.. ''ఇన్నాళ్ళకి బ్రహ్మచర్యం నుండి తప్పించావు. థాంక్యూ వెరీ మచ్'' మిత్రుడ్ని కౌగిలించుకున్నాడు రాకేష్.

''ష్.. తర్వాత మాట్లాడదాం నువ్వెళ్ళిపో ఇప్పుడు'' అన్నాడు రూపేష్.

రాకేష్ వెళ్ళిపోయాక మాలిక దుస్తులు సర్దేసి, ఆమెను పొదివి పట్టుకుని మెట్లమీంచి నడిపించుకుంటూ తీసుకెళ్ళి వాళ్ల ఇంట్లో మంచంమీద పడుకోబెట్టేసి తలుపులు దగ్గరగా వేసి వచ్చేసాడు రూపేష్.

మర్నాడు ఉదయం...

''ఏమిటి నిన్న రాత్రి అలా మొద్దులా నిద్రపోయావు?'' ఏం ఎరగనట్టు అమాయకంగా అడిగేడు రూపేష్.

''నాకూ అదే అర్థం కాలేదు. మా అమ్మ కూడా అంది అదేమి నిద్రే.. ఇల్లెవరన్నా దోచుకుపోయినా లేచేటట్టు లేవు నిన్న రాత్రి అని..'' ఆశ్చర్యంగా అంది మాలిక.

రూపేష్‌కి అర్థం అయింది మాలికకి ఏ అనుమానం రాలేదని. 'హమ్మయ్య' తేలిగ్గా నిట్టూర్చాడు రూపేష్.

★ ★ ★

ఆ రోజు ఆదివారం..

మర్నాటి పరీక్షకు సిద్ధమవుతున్నాడు రూపేష్. పుస్తకాలు ముందేసుకుని ప్రిపేరవుతున్న అతనికి పల్లవి వచ్చి తాళం చెవులు ఇచ్చి.. ''మా అక్క చుట్టాలింటికి వెళ్లింది. వచ్చేక తనకి తాళాలివ్వండి. అమ్మా, నాన్నా, నేనూ సినిమాకు వెళుతున్నాం'' అని చెప్పి వెళ్లింది.

పుస్తకాలు పక్కన పెట్టేసి మాలికకోసం ఎదురు చూడసాగేడు రూపేష్. అప్పటికే అతను ఈ ఇంటికి చాలా దూరంలో మరో రూం అద్దెకు తీసుకున్నాడు. వచ్చేవారం మాలిక తన అమ్మమ్మగారింటికి సెలవులు గడిపేందుకు వెళుతుందని తెలుసు రూపేష్‌కి. మాలిక లేని సమయంలో ఇల్లు ఖాళీ చేస్తే ఏ సమస్యా ఉండదని అతని ఉద్దేశ్యం. అందుకే ఆఖరుసారి ఆమెతో పొందుకోసం అతను ఎదురుచూస్తున్నాడు.

మాలిక వచ్చింది.

''తాళం చెవులు'' చెయ్యి చాపి అంది.

''తాళాలే కాని.. మరింకేం వద్దా?'' చెయ్యి పట్టి ఆమెని దగ్గరకు లాక్కున్నాడు రూపేష్.

''వద్దు.. ఇప్పటికే చాలాసార్లు.. నేను చాలా పెద్ద తప్పు చేస్తున్నానేమో అన్పిస్తోంది.. ఇక వద్దు..'' అతని నుండి దూరంగా జరుగుతూ అంది మాలిక.

''సరే.. ఇక వద్దు.. ఇదే ఆఖరుసారి'' ఆమెని చుట్టేసాడు రూపేష్. కాదనలేకపోయింది మాలిక.

అతని చేతుల్లో ఆమె నడుము కవ్వంలా మారిపోయింది. కమలాపండు తొనల్లాంటి ఆమె పెదవులను, అతని పెదవులు హత్తుకుని మధువును గ్రోలసాగాయి.

ఆమె గుప్పెళ్ళలో అతని క్రాఫ్! నిస్సహాయంగా నేల రాలేయి వాళ్ల వంటిమీది వలువలు..

''టక్.. టక్..'' ఎవరో తలుపు కొడుతున్నారు.

''రూపేష్...'' ఆ గొంతు విని చల్లటి నీళ్ళు మీద పడ్డట్టు ఉలిక్కిపడ్డాడు రూపేష్.

''మా నాన్న...'' వణికిపోతూ అన్నాడు.

''ఇప్పుడెలా?'' మాలిక గుండె గుబుగుబలాడసాగింది. త్వరత్వరగా బట్టలు వేసుకున్నారిద్దరూ.

''రూపేష్..'' తలుపు గట్టిగా బాదసాగేడు మాణిక్యాలరావు.

మెల్లగా తలుపు తీసాడు రూపేష్.

''నిద్రపోతున్నావా?'' రేగిపోయిన కొడుకు జుట్టుని ఆప్యాయంగా సర్దుతూ గదిలోకి అడుగుపెట్టాడు మాణిక్యాలరావు.

మాణిక్యాలరావు పక్క నుంచి తలవంచుకుని వేగంగా పరిగెత్తుకుని వెళ్లిపోయింది మాలిక.

నిర్ఘాంతపోయాడాయన!

తలవంచుకు నిలబడ్డ రూపేష్ వంక చూసాడు. అతని బుగ్గ మీది కాటుక మరకా తిరగేసి వేసుకున్న కట్ బనియన్... మాణిక్యాలరావుకి ఆ గదిలో ఏం జరిగిందన్నదాన్ని చెప్పకనే చెబుతున్నాయి.

''ఎవరా అమ్మాయి?''

''ఇంటిగల వాళ్ళమ్మాయి...''

''ఇద్దరూ ప్రేమించుకుంటున్నారా?''

''....''

''అక్కడ మీ అమ్మ కార్తీకతో నీ పెళ్లిని మురిసిపోతుంటే నువ్విక్కడ..''

''నేను మావయ్య కూతుర్నే చేసుకుంటాను నాన్నా..'' చప్పున అన్నాడు రూపేష్.

''మరీ అమ్మాయి సంగతి?''

''....''

''ఎంత దుర్మార్గుడివిరా నువ్వు? ఓ మర్యాదస్తుల కుటుంబంలో పుట్టిన ఈ అమ్మాయితో సరదాలన్నీ తీర్చుకుని తర్వాత మేం చూసిన సంబంధం చేసుకుంటావా? పదిమందికి నీతి చెప్పి శభాష్ అనిపించుకున్న మనిషినిరా నేను. కన్నకొడుకు తప్పు చేస్తే ఊరుకుంటానా? ఇప్పుడే ఆ అమ్మాయి తాలూకు పెద్దవాళ్లతో మాట్లాడి మీ పెళ్లికి ఏర్పాట్లు చేస్తాను. నాకూ ఆడపిల్లలున్నారు. ఆ అమ్మాయి ఉసురు మనకు తగలకూడదు'' ఆవేశంగా అన్నాడు మాణిక్యాలరావు.

''నాన్నా.. వద్దు..'' కంగారుగా అన్నాడు రూపేష్.

''నోర్మూయ్.. నేను చెప్పింది చెయ్యి'' కరుగ్గా అన్నాడు మాణిక్యాలరావు.

తండ్రివంక పిచ్చివాడిలా చూసాడు రూపేష్. ఏం చెప్పి తండ్రిని ఆపాలో అర్థం కాలేదు అతనికి.

మాణిక్యాలరావు, మాలిక తల్లితండ్రులకి జరిగినదంతా చెప్పి... పెళ్ళి చెయ్యమని అడగటం వాళ్ళు ఒప్పుకోవటం.. పది రోజుల్లోనే పెళ్ళికి మంచి ముహూర్తం ఉండటం.. అన్నీ సినిమాలా తన కళ్ళ ముందు జరిగిపోతుంటే ప్రేక్షక పాత్ర వహించక తప్పలేదు రూపేష్‌కి!

కక్కలేక మింగలేక అతను పడుతున్న అవస్థ అంతా ఇంతా కాదు!

చివరికి మాలిక మెళ్ళో మూడు ముళ్ళు వేయక తప్పింది కాదు రూపేష్‌కి!

దొంగకి తేలు కుట్టినప్పటిలాంటి పరిస్థితిని అతను జీవితాంతం భరించక తప్పదు.

☆

